నేటిధాత్రి®
నిష్పాక్షికమైన వార్తల నిజరూపం
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

# ఈటలపై జనం తిరుగుబాటు

- గ్రామాల్లో అడుగుపెట్టగానే అందరూ ఒక్కటౌతున్నారు
- దుమ్మెత్తి పోస్తూ..శాపనార్ధాలు పెడుతున్నారు
- వెనక్కి తిరిగి చూడకుండా జారుకుంటున్న ఈటల
- ఈటెలను ఊళ్లలోకి రానివ్వమంటున్న మహిళలు




రేపటి మీ నేటిధాత్రి దినపత్రికలో

వరంగల్ బుధవారం 29-09-2021 సంపుటి : 17 సంచిక : 150 పేజీలు : 04 రూ॥ 3.00

# ఈఓ అక్రమ ఇగురం

## తప్పుడు అర్హతల ఉద్యోగికి ఈవో రక్షణ




- గత ఈవో చేస్తే ....ఈ ఈవో కొనసాగింపు
- తప్పు జరిగిందని తెలిసినా కాపాడేందుకు ఈవో పాట్లు
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తప్పించుకునే ప్రయత్నం
- ఇలాంటి వాళ్లు దేవాదాయ శాఖలో కోకోల్లలంటున్న ఈవో
- తప్పుడు అర్హత ఉద్యోగిపై ప్రత్యేక శ్రద్ధ
- సమధానం చెప్పాల్సిన వ్యక్తే దొంగకు సర్ది చెబుతున్న వైనం
- గత,ప్రస్తుత ఈవోలు ముడుపుల మాయతోనే బరితెగిస్తున్నారా..?
- వెంకన్న సన్నిధిలో ఈవో నిర్లక్ష్యంతోనే అక్రమ 'శేషం'

**బ్యూరో,నేటిధాత్రి:** అత్యంత ప్రధాన భక్తి నిలయాలుగా , మానసిక ప్రశాంతతను, జీవిత సత్యాలను సాక్షాత్కరించే దేవాలయాల్లోనూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. దేవాలయాల్లో జరుగుతున్న ఈ అక్రమాలు వేరెవరో బయట వ్యక్తులు వచ్చి చేస్తే వారికి ఆధ్యాత్మిక భావన , దైవ చింతన , నమ్మకం లేని వారు తప్పుడు కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అనుకోవడంలో పెద్ద తప్పేం లేదు. ఎందుకంటే తనకు తానుగా ఆ దైవాన్ని నమ్మలేని వ్యక్తికి అక్రమాలు చేయడానికి ఏ ప్రాంతమైన ఒక్కటిగానే భావిస్తారు. కాని ఇక్కడ నిత్యం దేవుని సేవలో ప్రతి దేవాలయాన్ని తన సేవలతో వృద్ధిలోకి , ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించే వ్యక్తులే ఈ అక్రమానికి ఆజ్యం పోసి కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తప్పని తెలిసినా తప్పుడు మార్గంలో పదోన్నతికి సహకరించి తప్పుడు పత్రాలు తెచ్చుకోవడంలో గత ఈవో అన్నితానై సలహాలు ఇచ్చి ఈ అక్రమానికి పునాది వేస్తే...ప్రస్తుత ఈవో ఆ తప్పును కొనసాగించడంలో అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలుస్తున్నది. తప్పుడు విద్యార్హతలను చూపి పదోన్నతి పొందిన ఉద్యోగికి సంబంధించి వ్యవహారం బయటకు వచ్చిందని తెలిసినా ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న ఈవో ఒక ప్రైవేటు వ్యక్తిలా అక్రమానికి పాల్పడిన ఉద్యోగికి బసటగా నిలవడమే కాకుండా దేవాలయ ఉద్యోగులతో ఇదేం తప్పు కాదని మాట్లాడుతుండడం ఆయన అక్రమ ప్రోత్సాహానికి నిదర్శనంగా కనిపిస్తుంది. వివరాల్లోకి వెళితే ఓరుగల్లు నగరంలో ఉన్న ఓ దేవాలయంలో ఓ ఉద్యోగి 16 సం వత్సరాల క్రితం స్వీపర్‌గా ఉద్యోగం పొందారు. స్వీపర్‌గా ఉద్యోగం నిర్వహిస్తున్న ఆ ఉద్యోగికి కొన్ని సంవత్సరాలకు ప్రమోషన్ కల్పించడానికి ఓ ఈవో ఆమెకు అవసరమైన సలహా ఇచ్చి తప్పుడు విద్యార్హతలను తెప్పించి పదోన్నతి కల్పించారు. అప్పటి నుండి ఆ ఉద్యోగి స్వీపర్ నుండి మరో ఉద్యోగిగా కొనసాగుతున్నది. దేవాదాయ శాఖలో అక్రమ మార్గంలో పదోన్నతులు ఉద్యోగాలు పొందాలని చూడడం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన కార్యనిర్వాహక అధికారులే తప్పుడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి దేవాలయాల్లో ఇలాంటి తప్పులకు స్థానం కల్పిస్తుండడం పట్ల మిగతా అధికారులపై ప్రజలు తప్పుడు అభిప్రాయం ఏర్పడ్డానికి అవకాశం కల్పించినట్లైంది. పదోన్నతి కల్పించడంలో జరిగిన తప్పిదం గురించి ప్రస్తుత కార్యనిర్వాహక అధికారికి సమాచారం ఉన్నప్పటికి ఆయన తప్పుడు సరిదిద్దేలా అంతర్గతంగా చర్యలు తీసుకుని దేవాలయాల నిర్వహణపై నమ్మకాన్ని పొంపొందించాల్సింది పోయి తప్పుడు పత్రాలతో ఉద్యోగ పదోన్నతి పొందిన వ్యక్తికి అండగా నిలవడం ఆయన నైజానికి నిలువుటద్దంగా కనిపిస్తున్నది.

# రేపే భవానీపూర్ ఉప ఎన్నిక



**కోల్‌కతా,నేటిధాత్రి:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బరిలో ఉన్న భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు పోలింగ్ గురువారం జరగనుంది. అయితే గతంలో బెంగాల్‌లో ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పోలింగ్ నేపథ్యంలో భవానీపూర్ నియోజ కవర్గంలో 15 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. "ప్రతి పోలింగ్ బూత్ లోపల కేంద్ర బలగాలకు చెందిన ముగ్గురు జవాన్లు, పోలింగ్ కేంద్రం బయట రాష్ట్ర పోలీసులు పహారా కాస్తారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదు. రాళ్లు, బాణసంచా, ఇతర పేలుడు పదార్థాలు, ఆయుధాలను వెంట తీసుకెళ్లడంపై నిషేధం విధించాం. ఒక అదనపు పోలీస్ కమిషనర్, నలుగురు జాయింట్ కమిషనర్లు, 14 డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లను భవానీపూర్‌కు పంపించాం. 13 క్విక్ రెస్పాన్స్ బృందాలు, స్టాటిక్ సర్వెలెన్స్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్స్ విధుల్లో ఉంటారు" అని కోల్‌కతా పోలీసులు వెల్లడించారు.

భవానీపూర్ నుంచి గెలుపొందిన టీఎంసీ నేత సోభాందేవ్ ఛటోపాధ్యాయ రాజీనామాతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ నుంచి ఓటమి చవిచూసిన మమతా బెనర్జీ.. ఇప్పుడు ఈ ఉపఎన్నికలో భవానీపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. దీదీకి పోటీగా భాజపా నుంచి న్యాయవాది ప్రియాంక టిబ్రివాల్ బరిలోకి దిగుతున్నారు. కాంగ్రెస్ ఈ పోటీకి దూరంగా ఉంది.

# నిజం కోసమే పోరాడతా

## నవజోత్ సింగ్ సిద్ధూ



**చండీగఢ్,నేటిధాత్రి:** పంజాబ్ కాంగ్రెస్ చీఫ్(పీసీసీ) పదవికి రాజీనామా చేసి అందరినీ షాక్‌కు గురిచేసిన నవజోత్ సింగ్ సిద్ధూ.. బుధవారం ట్విటర్ వేదికగా వీడియో సందేశం ఇచ్చారు. 'నా తుదిశ్వాస వరకు నిజం కోసమే పోరాడతాను' అని అన్నారు. అవినీతి మరకలు అంటిన నేతల్ని ప్రభుత్వంలోకి అనుమతించబోమని వ్యాఖ్యలు చేశారు. 'ఇది వ్యక్తిగత విషయాల కోసం జరిగే యుద్ధం కాదు. సిద్ధాంతాల కోసం జరిపే పోరాటం. నేను సిద్ధాంతాల విషయంలో రాజీ పడను. అవినీతి మరకలు అంటిన మంత్రులను తిరిగి తీసుకురావడానికి నేను ఏ మాత్రం అంగీకరించలేను' అని ఆ వీడియోలో సిద్ధూ తన రాజీనామా వెనుక గల కారణాన్ని వెల్లడించారు. అలాగే ఆయన రాజీనామాపై వెనక్కి తగ్గే యోచనలో లేనట్లు సన్నిహిత వర్గాల సమాచారం.

గత కొద్ది నెలలుగా పంజాబ్ కాంగ్రెస్ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. కెప్టెన్ అమరీందర్ సింగ్ ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవడం, చరణ్‌జిత్ సింగ్ చన్నీ ఎంపిక కావడం.. వంటి కీలక వ్యవహారాల్లో సిద్ధూ పాత్రే ప్రధానం. అయితే చన్నీ తన కేబినెట్‌లో చేర్చుకున్న మంత్రుల విషయంలో ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇసుక మైనింగ్ కుంభకోణంలో రానా గుర్జిత్ సింగ్ పాత్రపై ఆరోపణలున్నాయి. ఇప్పుడు చన్నీ తిరిగి ఆయన్ను కేబినెట్‌లోకి చేర్చుకున్నారు. ఈ ఆరోపణలతోనే 2018లో కెప్టెన్ కేబినెట్ నుంచి ఆయన వైదొలిగారు. అయితే ఆ ఆరోపణలు అవాస్తవమని విచారణ కమిటీ తేల్చింది. ఇదిలా ఉండగా.. కొద్ది నెలల్లో ఎన్నికలకు వెళ్లనున్న పంజాబ్‌కు తాజా పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయి.

# కేటీఆర్ వల్లే ఐటీ అస్తవ్యస్తం

## బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు



**డెస్క్,నేటిధాత్రి:** అసెంబ్లీ సాక్షిగా మంత్రి కేటీఆర్ ఐటీ కంపెనీలపై అబద్ధాలు చెప్పిండన్నారు బీజేపీ ఎమ్మెల్యే రఘునం దన్ రావు. అబద్ధాలు ఆడడంలో కేటీఆర్ కు నోబెల్ ప్రైజ్ ఇవ్వాలన్నారు. ఐటీ ఇండస్ట్రీస్ పై అసెంబ్లీలో కేటిఆర్ స్పీచ్ పై రఘునందన్ రావు ప్రెస్ మీట్ నిర్వహిం చారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి కారణంగానే తెలంగాణాలో ఉండలేమని హైదరబాద్ నుంచి చాలా ఐటీ సంస్థలు వెళ్ళిపోతున్నాయని తెలిపారు.నేను చెప్పేది తప్పయితే అమరవీరుల స్తూపం దగ్గర ముక్కు ను నేలకు రాస్తా...కేటీఆర్ చర్చకు సిద్ధమా...అని సవాల్ విసిరారు. ఐటీ కంపెనీలు హైదరాబాద్ నుంచి వెళ్లి పోతున్నయో లేదో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రఘునందన్ రావు. 2007 సవంత్సరాలో రాజశేఖర్ రెడ్డి టైంలో మెదక్ జిల్లా తెల్లాపూర్ లో ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు స్పేయార్ అనే ఐటీ కంపెనీ 400 ఎకరాలను వేలం పాటలో 1686 కోట్లకు దక్కించుకుందని.. అడ్వాన్స్ కింద 400 కోట్లు కూడా చెల్లించిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ టైం లో కొన్ని రోజులు ఆగిన తర్వాత 2014 లో కేసీఆర్‌ను కలిసి మెదక్ జిల్లా తెల్లాపూర్ 400 ఎకరాల గురించి దరఖాస్తు చేసుకుందన్నారు. పరిశీలిస్తామని చెప్పిన కేసీఆర్ పట్టించుకోకపోవడంతో.. 2014 నుంచి తిరిగి తిరిగి 2021లో తెలంగాణ నుంచి టిస్మాన్ స్పెయార్ అనే ఐటీ కంపెనీ వెళ్లిపోయిందన్నారు. ఇది నిజామో కాదో కేటీఆర్ చెప్పాలన్నారు రఘునందన్ రావు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు..న్యూయార్క్ నుంచి చార్టెడ్ ఫ్లైట్ లో వచ్చిన టిస్మాన్ స్పెయార్ ను తండ్రి, కొడుకు పట్టించుకోలేదని విమర్శించారు.సీఎం కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ నిర్వాహకం వల్ల చాలా కంపెనీలు హైదారాబాద్ నుంచి వెళ్లిపోతున్నాయని..లీగల్ సమస్య ఉన్న భూములను ఐటీ పార్క్ లకు చూపిస్తున్నారన్నారు. లీగల్ సమస్యలు ఉన్నాయనీ.. వరెస్ట్ సిటీ అని ఐటీ కంపెనీ లు వెళ్లిపోతున్నాయని తెలిపారు. 5 ఏండ్లయిన లాండ్ సమస్య పరిష్కారం కాకపోవడంలో డాఎల్ఫ్ కూడ వెళ్ళిపోయిందన్నారు. ఇది వాస్తవమా కాదా అనేది కేటీఆర్ చెప్పాలన్నారు.ఉప్పల్, రామంతపూర్ ఐటీ కంపెనీల వైపు కేటీఆర్ ఎందుకు వెళ్ళడం లేదు.? అని ప్రశ్నించారు రఘునందన్ రావు. కొంపల్లి లో ఐటీ పార్క్ పెడతాం అంటే కూడా అనుమతులు ఇవ్వటం లేదని తెలిపారు. జిల్లాల్లో ఐటీ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు ఏమైంది? పేపర్లలో ఐటీ కంపెనీ పెట్టుబడులు పెడుతున్నట్టుగా అన్ని అబద్ధాలు రాపిస్తున్నారన్న రఘునందన్ రావు.. అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెప్పిండన్నారు. కేటీఆర్ చెప్పిన విషయాలు ప్రజలు నమ్మొద్దన్నారు.

# కేటీఆర్ ప్రధాని అవడం ఖాయం

## టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**హైదరాబాద్ ,నేటిధాత్రి:** మంత్రి కేటీఆర్ అసెంబ్లీ స్పీచ్ అనంతరం ప్రతిపక్షాలు ఆగం అవుతున్నాయి. బండి సంజయ్ లేఖలు రాయాల్సింది ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాదు ప్రధాని మోదీకి అని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ భవన్‌లో ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశంతో కలిసి మీడియాతో మాట్లాడారు. బండి నడక యాత్రలో తొండి మాటలు మాట్లాడు తున్నారని విమర్శించారు.

బీజేపీ అంటే ప్రజలను పట్టి పీడిస్తూ జలగ పార్టీగా మారిందన్నారు.

శ్రీకాంతాచారి మరణానికి కారణం చంద్ర బాబు- రేవంత్ రెడ్డి కాదా? అని ప్రశ్నించా రు. శ్రీకాంతాచారికి రేవంత్ రెడ్డి కి సంబం ధం ఏంటి. ఆనాడు రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారన్నాడు. సోనియాగాంధీ దయ్యం- బలిదేవత అన్న రేవంత్ రెడ్డి ఇవ్వాళ అమ్మ దేవత అయిందా అని సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చేసేది ఆకలి పోరాటం కాదు- అజీర్తి పోరాటం. తెలంగాణ యువత అమరులు కావడానికి కాంగెస్, టీడీపీ పార్టీలే కర్త, కర్మ అన్నారు. ఫసల్ బీమాను బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా తిరస్కరించాయి.

బండి సంజయ్ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఢిల్లీకి పాదయాత్ర చెయ్యాలని సూచించారు. ఫాదర్ ఆఫ్ ద లాయర్ అరవింద్ ఆయన కుటుంబం అన్నారు. కేటీఆర్ రెండు గంటల స్పీచ్‌కే బీజేపీ- కాంగ్రెస్ ఉలిక్కి పడుతోందని పేర్కొన్నారు. మేము కూడా రోజూ మీకు లేఖలు రాస్తామన్నారు. నాగార్జున సాగర్‌లో పట్టిన గతే హుజురాబాద్‌లో కాంగ్రెస్ కి పట్టబోతోందని జోస్యం చెప్పారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కనిపించలేదు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసింది యువత- పట్టభద్రులు- నిరుద్యోగులేనని గుర్తు చేశారు. అక్బరుద్దీన్ ఓవైసీ తరహాలో బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. హుజురాబాద్ ఎన్నిక తరువాత బండి సంజయ్- రేవంత్ రెడ్డి మెంటల్ హాస్పిటల్ లో అడ్మిట్ అవుతారని జీవన్ రెడ్డి తెలిపారు.

ఎమ్మెల్సీ మల్లేశం మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. హుజురాబాద్ లో కాంగ్రెస్ లేనే లేదు. బీజేపీకి డిపాజిట్లు వస్తయా అని సందేహం వెలిబుచ్చారు. ధర్మపురి అరవింద్‌ను త్వరలోనే ప్రజలు నియోజకవర్గ బహిష్కరణ చేస్తారన్నారు.

# వరుసగా రెండో రోజు 20వేల దిగువనే



**దిల్లీ,నేటిధాత్రి:** దేశంలో కరోనా వ్యాప్తి అదుపులోనే ఉంది. వరుసగా రెండో రోజూ కొత్త కేసులు 20వేల దిగువనే నమోదయ్యాయి. అయితే ముందురోజు కంటే స్వల్పంగా పెరిగాయి. మృతుల సంఖ్యలో మాత్రం పెరుగుదల కనిపించింది. ఈ మేరకు బుధవారం కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాలను వెల్లడించింది. 24 గంటల వ్యవధిలో 15,04,713 మందికి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. 18,870 మందికి పాజిటివ్‌గా తేలింది. ఒక్క కేరళలోనే 11 వేలకు పైగా కేసులు బయటపడ్డాయి. మరో 378 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం కేసులు 3.37 కోట్లకు చేరగా.. 4.47 లక్షల మంది మృత్యుఒడికి చేరుకున్నారు.

నిన్న 28,178 మంది కరోనా నుంచి కోలుకున్నారు. ఇప్పటివరకు వైరస్‌ను జయించిన వారి సంఖ్య 3.29 కోట్లకు చేరింది. కొత్త కేసుల సంఖ్య తగ్గుతుండటంతో క్రియాశీల కేసుల సంఖ్య మరింత తగ్గింది. ప్రస్తుతం 2,82,520 మంది కొవిడ్‌తో బాధపడుతున్నారు. క్రియాశీల రేటు 0.84 శాతానికి తగ్గగా.. రికవరీ రేటు 97.83 శాతానికి పెరిగింది. మరోపక్క నిన్న 54.13 లక్షల మంది టీకా వేయించుకున్నారు. ఇప్పటివరకు పంపిణీ అయిన డోసుల సంఖ్య 87.6 కోట్లకు చేరింది

# అరూరి ఆధ్వర్యంలో చేరికలు



**కరీంనగర్ (హుజూరాబాద్ ),నేటిధాత్రి:** నియోజకవర్గంలో ఈటల రాజేందర్‌కు చేదు అనుభవం ఎదురైంది. మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన ఈటలకు నిరసన సెగ తలిగింది. వివరాలు..పాపయ్యపల్లిలో ప్రవీణ్ యాదవ్ అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం చనిపోయాడు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేదుకు బుధవారం ఈటల అక్కడకు వెళ్లారు. ఈ క్రమంలోనే మృతుడి కుటుంబ సభ్యులు ఆయనకు ఊహించని షాక్ ఇచ్చారు. ఈటలను చూడగానే ఒక్కసారిగా తిట్లదండకం అందుకు న్నారు. ఆయన వల్లే తమ బిడ్డ మృతి చెందాడని మృతుని తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో ఏంచేయాలో తెలియని స్థితిలో ఈటల పోలీసుల సాయంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. జమ్మికుంట మండలానికి చెందిన ఎంపిటిసిలు,సర్పంచ్ లు జమ్మికుంట మండల ఇంచార్జ్ లు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వర్ధనపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.వారికి 30% జీతాలు పెంచిన సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లికి మరియు ఎమ్మెల్యే అరూరి కి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్,సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి,మహేందర్,రామస్వామి, సత్యం, రాజిరెడ్డి,భద్రయ్య,ఎంపిటిసిలు మల్లేశం,భీమ్ రావు,రాజయ్య పాల్గొన్నారు..

# ఈటలకు చేదు అనుభవం



**కరీంనగర్,నేటిధాత్రి:** హుజూరాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్‌కు చేదు అనుభవం ఎదురైంది. మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన ఈటలకు నిరసన సెగ తలిగింది. వివరాలు.. పాపయ్యపల్లిలో ప్రవీణ్ యాదవ్ అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం చనిపోయాడు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేదుకు బుధవారం ఈటల అక్కడకు వెళ్లారు. ఈ క్రమంలోనే మృతుడి కుటుంబ సభ్యులు ఆయనకు ఊహించని షాక్ ఇచ్చారు. ఈటలను చూడగానే ఒక్కసారిగా తిట్లదండకం అందుకున్నారు. ఆయన వల్లే తమ బిడ్డ మృతి చెందాడని మృతుని తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో ఏంచేయాలో తెలియని స్థితిలో ఈటల పోలీసుల సాయంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు.

# జిల్లా అధ్యక్షురాలిగా మల్లేశ్వరి



మల్లేశ్వరి మహిళా అధ్యక్షురాలు గా ఎన్నిక చేశారు

**హనుమకొండ ,నేటిధాత్రి:** పల్ల కొండ మల్లేశ్వరి హనుమకొండ మహిళ జిల్లా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నిక తెలంగాణ ఏకలవ్య ఎరుకల గిరిజన హక్కుల పరిరక్షణ సాధన సంఘం పౌండర్ ఆఫ్ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ మరియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరాజు ఏకాంబరం సహితంగా ఎన్నిక చేయడం జరిగినది ఆదివాసి గిరిజన ఎరుకల కులము కు చెందిన పల్ల కొండ మల్లేశ్వరి స్వయం గ్రామం ఐ నా ఓ లు ఉన్నత విద్యలు పోస్ట్ గ్రాడ్యూవెట్ పీజీ చేసి ఇ సామాజిక కార్యక్రమాలు ఎన్నో చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పాల్గొని మా యొక్క కుల సంఘం లో కొంతకాలం పని చేస్తూ ఉండడంవల్ల ఈమెకు హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గా ఎన్నిక చేయడం జరిగినది ఇకనుండి %వ% తెలంగాణ ఏకలవ్య ఎరుకల గిరిజన హక్కుల పరిరక్షణ సాధన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి ఏ కార్యక్రమాలు చేసిన ముందుండి తన బాధ్యతను నెరవేరుస్తుందని వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ మరియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరాజ్ ఏకాంబరం సై యుక్తంగా ప ల కొండ

నేటిధాత్రి

## కాంగ్రెస్ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి



**ములుగు, నేటిధాత్రి:** ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి పుట్టిన రోజు మరియు షష్టి పూర్తి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రేపు భూపాల పల్లిలో జరిగే బహిరంగ సభకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు అని కావున ములుగు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గడిచిన 7యేండ్ల పాలనాల లో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాట తప్పిండు డబుల్ బెడ్ రూం లు కట్టి స్తా అన్నాడు అది లేదు, ఇంటికో ఉద్యోగం ఇస్తానని హామీ నెరవేర్చక పోగా నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిం డు,రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ చేస్తానని మాట తప్పిం డు,కేజీ టూ పీజీ ఉచిత నిర్భంద విద్య అమలు చేస్తా అన్నాడు,పోడు భూములకు పట్టాలు ఇస్తా అన్నాడు ఇలా అనేక మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ కు గుణపాఠం చెప్పాలి అని సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు గల్లీలో కుస్తి డిల్లీలో దోస్తీ అన్నట్లు బి.జె.పి టి.ఆర్.ఎస్ వ్యవహరిస్తుంది అన్నారు. రైతులను నట్టేట ముంచేందుకే కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ల చేతుల్లో పెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని మోడీ,కెసిఆర్ పాలనలో పేదలు నిరుపేదలుగా, సంపన్నులు అధిక సంపన్నులుగా అయ్యారని ప్రజల సమస్యలు పట్టని మోడీ పాలనలో దుర్భర పరిస్థితులు నెలకొంటున్నా యన్నారు. పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ ధరల పెంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకోంటున్నారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలకు నిరసిస్తూ ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటికరించే ఆలోచనను మోడీ సర్కార్ విరమించుకో వాలని పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని లేని యెడల పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఆయు బ్ ఖాన్,మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,మచ్చ శాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎంపీటీసీ మవురాపు తిరుపతి రెడ్డి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షకీల్,ఆత్మ డైరెక్టర్ ఆకు తోట చంద్ర మౌళి,మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రాజు యాదవ్,మాజీ ఉప సర్పంచ్ ఏళ్ళవుల అశోక్,మాజీ ఎంపీపీ నగేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, వంశిదర్ రెడ్డి,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు,జక్కుల సాంబయ్య, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు దేవ్ సింగ్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తారక్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు,ప్రతాప్ సింగ్,వార్డు సభ్యులు ఇమ్మడి రమేష్,అలువాల వెంకటేష్,షకీల్, జయకర్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఉమర్,మాజీ వార్డు సభ్యులు ఓడ రాజు,సీనియర్ నాయకుడు చింత నిప్పుల భిక్ష పతి,శ్యాం సుందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,యాసం రవి,మాజీ ఎంపీటీసీ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక





**దామెర, నేటిధాత్రి:** టిఆర్ఎస్ దామెర గ్రామ పార్టీ అధ్యక్షుడు, బతిని రాజు ఆధ్వర్యంలో, దామెర గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు గా మెరుగు సంతోష్‌ను, ప్రధాన కార్యదర్శి గా పిడుగు కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, బత్తిని రాజు తెలిపారు, ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మెరుగు సంతోష్ , పిడుగు కుమార్, మాట్లాడుతూ, యూత్ ను కలుపుకొని పార్టీ బలోపేతానికి ముందుకు వెళ్తానని, టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్తానని, మా ఎన్నికకు సహకరించిన, ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షుడు పోలం కృపాకర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బిల్లా రమణారెడ్డి, దామెర గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల ప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు దమెరుపుల శంకర్, కిషోర్, అల్లం రవి కుమార్, రాజు, ప్రసాద్ ,అనిల్ , చంటి, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హృదయ దినోత్సవం



**జగిత్యాల, నేటిధాత్రి:** రీసెర్చ్ సొసైటీ పర్ స్టడీ ఆఫ్ దయాబెటిస్ ఇన్ ఇండియా మరియు సేవా భారతి జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ఉమా శంకర్ గార్డెన్స్‌లో మధుమేహ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి,ఐఎంఎ జగిత్యాల అధ్యక్షులు డా.నరహరి, జిల్లా సేవా భారతి అధ్యక్షులు యండి శంకర్, పట్టణ సేవ భారతి అధ్యక్షులు పురుషోత్తం,స్థానిక కౌన్సిలర్ అల్లే గంగసాగర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమలు రాజకీయంగా ఎదగాలి



**చెన్నారావుపేట-నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అశోక్ పిలుపునిచ్చారు బుధవారం అమీనాబాద్ గ్రామంలో గ్రామ గొర్రెల సొసైటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గొల్ల కురుమలు తరతరాలుగా గొర్రెలు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారని వారు సామాజికంగా రాజకీయంగా వెనుకబడే ఉన్నారని ఇప్పటికైనా అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు ప్రస్తుతం ఉన్న తరుణంలో గొర్రెలను మేపుకోవడానికి మేత భూములు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతం లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి కాబట్టి ప్రభుత్వం నిరుద్యోగ అయినటు వంటి యువకులకు ఆధునిక పద్ధతిలో గొర్రెల పెంపకం మీద ట్రైనింగ్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి గొర్రెలు ఫామ్స్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం పంపిణీ చేసే గొర్రెలకు బదులు లబ్ధిదారుని ఎకౌంట్లో నేరుగా నగదు బదిలీ చేసి గొల్ల కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు అక్టోబర్ 5వ తేదీన గంగదేవిపల్లి గ్రామంలో జరిగే గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ద్వితీయ మహాసభలకు గొల్ల కురుమల పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మండల నాయకులు జక్క రవి గ్రామ సర్పంచ్ సిద్దన రమేష్ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు సొసైటీ అధ్యక్షులు కడారి బిరయ్య మంగ రవి బుర్రి యాదగిరి మరాఠీ బీరయ్య చీర అశోక్ అన్న రమేష్ రాములు సింగనవీణ కుమారస్వామి బండి హరీష్ అమ్మ మల్లయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండలం లో ని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె దేవరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో యాదవ కుటుంబాలు నేడు టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారినికి వీణవంకమండల ఎన్నికల ఇంచార్జి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించాడు ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ సర్పంచ్ చినాల ఐలయ్య యాదవ్, స్వామి యాదవ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గెల్లు మల్లయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పంట మార్పిడిపై రైతులకు అవగాహన కార్యక్రమం



**ములుగు జిల్లా, వెంకటాపూర్, నేటిధాత్రి:** వెంకటాపుర్ మండలంలోని నర్సాపూర్ గ్రామములో బుధవారం యాసంగి పంటల మార్పిడిపై రైతులకు ముఖ్యఅతిథిగా హాజరయిన భూపాలపల్లి-ములుగు జిల్లాల రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ పల్లా బుచ్చయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలపు పంటలు ప్రభుత్వమే రైతులనుంచి కొనుగోలుచేస్తుందని,కాని రాబోవు యాసంగి పంటలో మాత్రము రైతులు పంట మార్పిడి విధానమును అలవర్చుకోవాలి పల్లా బుచ్చయ్య రైతులను కోరారు. ఎందుకనగా ప్రభుత్వము వద్ద రాబోవు 5 సంత్సరాలకు సరిపడ వరి ధాన్యం నిలువ వున్నది కావున వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ యం. రమేష్, గ్రామ కో-ఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, జె డి ఏ శ్రీపాల్,మండల వ్యవసాయ అధికారి కల్యాణి స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబనికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట-నేటిధాత్రి:** మండలంలోని పాపయ్య పేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన యాట బిక్షపతి,సూర మల్లమ్మ కుటుంబాలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యాట బిక్షపతి కుటుంబానికి 50కిలోల బియ్యం, 1000 రూపాయాల నగదు మరియు సూర మల్లమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం టిఆర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ గౌడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మొగిలి రమాదేవి కేశవ రెడ్డి, మజ్జిగ రాంబాబు, దేవసింగ్, భూక్యా రవీందర్, అజ్మీరా పంతులు, కుండే భద్రయ్యా, లింగాల సారంగం, గుర్రం రవి, బత్తిని రమే ష్, ఆకుల భాస్కర్, ముత్యాల సారంగం, మేడి సుధాకర్, బర్ల యాకాయ్య, ఎస్ డి పాశ, మరపాల వీరస్వామి,వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో రైజింగ్ సన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని రైజింగ్ సన్ స్కూల్ విద్యార్థులు నవోదయ పరీక్షలో జిల్లా వ్యాప్తంగా రెండు స్థానాలను కైవసం చేసుకున్నరు, చల్లగారిగ గ్రామంలోని రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చిరంజీవి సంగా అక్షయ్, గౌడుగు అభినవ్ విద్యార్థులకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేకంగా అభినందించిన చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్ స్థానిక సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎరుకొండ గణపతి నాయకులు కాట్రేవుల కుమార్.ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లడుతూ గడిచిన రెండు సంవత్సరాలు కరోనా ఉధృత దృష్ట్యా విద్యార్థుల చదువులు చాలా వెనకపడ్డాయి. కానీ ఈ విద్యార్థులు పట్టువదలని విక్రమార్కుడిల ఎంతో శ్రద్ధతో చదవి జిల్లాలో రెండు సీట్లు ఈ పాఠశాల విద్యార్థులకి రావడం చాలా గొప్ప విషయం ఉపాధ్యాయుల బోధన తీరు పిల్లల చదువుపై చాలా ప్రభావితం చెసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందన తెలిపారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా



➤ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని నార్లాపూర్ గ్రామ శివారులోని వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బుధవారం వరకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టగా ఈర్ల అభినవ్ మృతదేహం ఉదయం దొరికిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రమాద వశాత్తు వాగులో పడి ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడం చాలా బాధాకరం ప్రస్తుతం ఈర్ల అభినవ్ మృతదేహం దొరికింది.కౌశిక్ మృతదేహం కోసం ప్రత్యేక రీస్క్యూ బృందాలు అధికారుల సూచనలతో గాలింపు జరుగుతుందన్నారు. ఈ సంఘటనను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రభుత్వం తరపున ఒక్కరికి రూ.5లక్షల చొప్పున ఎక్స్రేషియా అందిందించేందుకు కృషిచేస్తా.వారి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్లుకూడ మంజూరు ఇస్తామని తెలిపారు. ఏది ఏమైనా ఈ సంఘటన గ్రామంలో విషాదం నెలకొల్పింది. మృతులకు నా ప్రగాఢ సంతాపం,వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంఘటన జరిగిన కొద్దీ వ్యవధిలోనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టిన పోలీస్, రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపిలు,జెడ్పిటిసిలు,పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, తెరాస నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు ఎమ్మెల్యే హామీ



**జగిత్యాల, నేటిధాత్రి:** నూతన పీఆర్సీ 2018 తర్వాత పదవీవి రమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక పరమైన ప్రయోజనాలు కల్పిం చుట మరియు జులై 2018 తర్వాత పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులకు 61సం, రాల పదవీవిరమణ వయస్సు పెంపు వర్తింపజేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## డ్రైనేజ్ వాటర్ లీకేజీ సమస్యలను పరిష్కరించాలి



**కూకట్పల్లి, నేటిధాత్రి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్లో డ్రైనేజ్ వాటర్ లీకేజీ వల్ల కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారన్న సమా చారంతో, తక్షణమే స్పందించి, కాలనీలో పర్యటించి, జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించమని ఆదేశించిన హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడానికి నా వంతు శాయ శక్తుల కృషి చేస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదేవిదంగా వాటర్ పైప్ లైన్ లీకేజీ పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, అదేవిధంగా ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేయాలని అధికారులకు సూచించారు, అలాగే అన్ని కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబా టులో ఉంటానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో హైదర్నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు, వార్డు,ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు



**కాటారం,నేటిధాత్రి:** మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేసిన అభివృద్ధి టిఆర్ఎస్ నాయకులకు కనిపించకపో వడం శోచనీయమని ధన్వాడ ఎంపీటీసీ బోడ మమత, యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శ్రీధర్బాబు మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు, ఇంటింటికి ఇందిరమ్మ గృహాలు, వాడకు సిసి రోడ్లు, గ్రామంలో హెల్త్ సెంటర్లు త్రాగునీటి వసతి, నూతన పాఠశాల భవ నం, రైతులందరికీ రుణ మాఫీ అనేక అభి వృద్ధి వనులు ప్రత్యక్షంగా కనపడుతున్నా యని తెలిపారు శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తూ టిఆర్ఎస్ నాయకులు వారి నాయకుడు పుట్టమధు ధన్వాడలో చేసి న అభివృద్ధి ఏమిటో తెలపాలని డిమాం డ్ చేశారు. దళిత బందు కేవల ం హుజురాబాద్ దళితులకే కాకుండా హౌరాష్ట్రంలో ఉన్న దళితులందరికీహా అందేలా కృషి చేయాలని,లేని పోని అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. శ్రీధర్ బాబు హౌఎంతో అభివృద్ధి చేశారని, ప్రజలు కాంగ్రెస్ ను గెలిపిస్తారని గ్రహించాలని ఎంపీటీసీ బోడ మమత, యూత్ నాయకులు హితవు పలికారు.అభివృద్ధి చేయకుండా సొంతంగా ఆస్తులు సంపాదించుకునే నాయకులు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, శ్రీధర్ బాబును విమర్శించే నైతిక హక్కు ఈ నాయకులకు లేదని వారు తెలిపారు .ధన్వాడ గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి ఏ అభివృద్ధి చేశారో చెప్పాలని, మరొకసారి శ్రీధర్బా బు పై లేనిపోని అసత్య ఆరోపణలు చేసినట్లయితే సహించేది లేదని ఎంపీటీసీ బోడ మమత, గ్రామ సర్పంచి చల్లా రాజవ్వ వెంకన్న, ఉప సర్పంచ్ జంగిలి నరేష్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారగో ని శ్రావన్ గౌడ్, బొడిగే రాజీర్ గౌడ్, బోడ నరేష్,చీటూరి మహేష్ , బోడిగే శ్రీకాంత్, చీటురి రాజేష్, చీకట్ల ప్రశాంత్, కోండ్ర శివ తెలిపారు.

## నివాళులర్పించిన జడ్పీ చైర్మన్



**భీమదేవరపల్లి, నేటిధాత్రి:** భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో స్వాతంత్ర సమరయోధులైన పెంటపూర్తి అమృతమ్మ మృతదే హానికి పూలమాలవేసి నివాళులర్పించి మరియు అక్కడి నుండి గుల్ల రాజు మృతదేహానికి పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్. సర్పంచి మాడుగుల కొమురయ్య. తెరాస పార్టీ గ్రామ అధ్యక్షుడు శనిగరపు సదానందం. ఎంపిటిసి బొల్లంపల్లి రమేష్. సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోకు. తెరాస పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు యాదవ్.గిరాబోయిన ఓదెలు. తెరాస పార్టీ యూత్ ప్రెసిడెంట్ గుడికందుల పూర్ణ చందర్ మారుపాక శ్రీనివాస్. సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన టిఆర్ఎస్ నాయకులు



**చిల్పూర్, జనగామ, నేటిధాత్రి:** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. నూతనంగా నియామకమైన చిల్పూర్ మండలం టిఆర్ఎస్ గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడు బూస శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు శ్రీ రాముల రజితల ఆధ్వర్యంలో హన్మకొండలోని డాక్టర్ తాటికొండ రాజయ్యను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య అందరితో ఆత్మీయతగా పలకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ చైర్మన్ మేతే శ్రీను కర్రె రజిత, పి.రజిత, కె.రాజమ్మ,ఏ.కనకమ్మ, ఏ.లక్ష్మి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

